| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రాగం | : | | తాళం | : | గానం | : | |
| రచన | : | డా॥ తిరుమల శ్రీనివాసాచార్య | | | సంగీతం | : | కె. రామాచారి |

# 68. మనస్సు

ప ॥ మనస్సు వికసిస్తే మనిషి మహర్షి ఔతాడు

మనస్సు ప్రవహిస్తే మనిషి మార్గదర్శి ఔతాడు ॥ మనస్సు ॥

చ ॥ 1 చదువులు ఎన్ని ఉంటేనేమి? హృదయం లేకుంటే

తనువులు పెంచిన లాభం ఏమి? ధైర్యం లేకుంటే

ధనరాశులతో ఒరిగేదేమిటి? త్యాగం లేకుంటే ॥ మనస్సు ॥

చ ॥ 2 కరుణాగంగలు ఎదలో పొంగగ గౌతముడు ఘనుడయ్యాడు

ఈసును తుంచి ప్రేమనుపంచిన ఏసు దేవుడే అయ్యాడు

మానవులను సేవించిన గాంధీ మహాత్ముడయ్యాడు ॥ మనస్సు ॥